# సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 24, అక్టోబర్ 2024 పేజీలు - 8


## స్వర్ణగిరిలో స్వామి వారికి “అష్టదళ పాదపద్మారాధన సేవ”



భువనగిరి, మేజర్‌న్యూస్ ః బుదవారం రోజు స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వక స్వామి వారికి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు పద్మ పుష్పాలతో అష్టపద్మారాధన సేవను ఘనంగా నిర్వహించారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నయరానందకరముగా తిలకించి తన్మయులైనారు. అనంతరం లోక కల్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వామి వారిని మనిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్పమాలలతో శోభా యమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.

# మద్ధతు ధర కన్నా తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





నల్గొండ జిల్లా బ్యూరో

పత్తి రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 7521 /- కన్నా తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కోరారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం, చౌడంపల్లిలో ఉన్న వరలక్ష్మి కాటన్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి పత్తి కొనుగోళ్లపై ఆరా తీశారు. ఇప్పటివరకు కాటన్ మిల్‌కు వచ్చిన పత్తి, ప్రస్తుతం మిల్లులో ఉన్న పత్తి, తేమశాతం తనిఖీ చేశారు. మిల్లుకు పత్తి తెచ్చిన రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం భారత పత్తి సంస్థ ద్వారా ప్రకటించిన కనీస మద్దతు ధర 7521/- వచ్చే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ, మార్కెటింగ్, సీసీఐ, అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రైతులు సుమారు అయిదారు నెలలు కష్టపడి పత్తి పంటను పండిస్తారని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను పొందేందుకు పత్తి రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. నల్గొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 22 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు తేమ ఎక్కువగా లేకుండా పత్తిని ఆరబెట్టి తేమశాతం 12 కు మించకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. అలాగే పత్తి నాణ్యతతో ఉండాలని, రంగు మారకుండా, వర్షానికి తడవకుండా చూడాలని, పత్తిని రైతులు లూజుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు .12 శాతానికి మించి తేమ ఉన్నట్లయితే మద్దతు ధర రాదని, అందువలన రైతులు పత్తిని పొలం నుంచి తెంపిన తర్వాత నేరుగా కాటన్ మిల్లులకు తీసుకురాకుండా ఆరబెట్టి తీసుకురావాలని చెప్పారు. ఈ విషయంపై మార్కెటింగ్, వ్యవసాయ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రస్తుతం వర్షాలు ఉన్నందున పత్తిని ఆరపెట్టడం ఇబ్బంది అనిపించినప్పటికీ, ఈనెల 26 వరకే వర్షాలు ఉన్నాయని, ఆ తర్వాత లేవని అందువల్ల పత్తిని ఆరబెట్టి తీసుకురావాల్సిందిగా ఆయన సూచించారు. ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారులు పత్తి రైతులకు మీడియా ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, పత్తి రైతులు మద్దతు ధర పొందేందుకు పాటించాల్సిన నాణ్యత మిగతా 6లో

### గంట లింగయ్య కుటుంబానికి

## రూ॥ 10లక్షలు అందజేసిన కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి జిల్లాలోని సెర్ప్ సంస్దలో గత 23 సంవత్సరాలుగా ఎపిఎంగా గంట లింగయ్య పని చేస్తు అనారోగ్యంతో 18.04.2024 మరణించడం జరిగినది. ఈ సందర్భంగా సెర్ప్ సంస్ద నుండి లింగయ్యకు 10లక్షలు మరియు స్త్రీనిధి నుండి ఎక్స్‌గ్రెషియా కింద ఒక లక్షయభైవేలు నామిని అయిన అతని భార్య గంట సుమలతకు బుదవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదగా చెక్కును అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో డిఆర్‌డివో నాగిరెడ్డి,ఎచ్‌ఆర్ ఎపిఎం కవిత,స్త్రీనిధి ఆర్‌ఎం రామకృష్ణ పాల్గోన్నారు.

## తూకంలో తేడాలుంటే కేసు నమోదు చేస్తాం

వివరాలు 8లో

### లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ

## సీఎం రేవంత్ పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### రాపోలు నవీన్ కుమార్

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లపై బుల్డోజర్ ఎక్కించి చంపుతాను అని బెదిరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పై హత్య నేరం కింద కేసు నమోదు చేయాలి అని గరిడేపల్లి సలిగంటి నరేష్ కి పిర్యాదు చేయడం జరిగింది. పిటిషన్ ఇచ్చిన అనంతరం హుజుర్నగర్ నియోజకవర్గ బిఅర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతు గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా ముఠా నాయకుడిగా ప్రవర్తిస్తున్నాడు. ముఖ్య మంత్రికి పాలన చేతకాక అసహనంతో అశాంతి లేపే కుట్రకు తెరలేపుతున్నాడు. రేవంత్ వాడుతున్న ఆటవిక భాష శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందనీ వీపు చింతపండు చేస్తా బుల్డోజర్లు ఎక్కించి తొక్కుతా అని మా నేతలు కేటీఆర్, హరీష్ రావులను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్నాడనీ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా రేవంత్ బండ బూతులు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు అని తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలి. చిన్న పోస్టు పెడితేనే మా సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు నమోదుచేస్తున్నరు అని తొక్కుతా చంపుతా అంటూ సీఎం స్ధాయిలో బజారు భాష మాట్లాడం వల్ల కింది స్ధాయిలో కాంగ్రెస్ కార్యకర్తలను హింస చేయడానికి ప్రేరేపిస్తున్నారు హెూమ్ మంత్రిగా ఉంటూ పోలీసులకు రేవంత్ ఏం సందేశం ఇస్తున్నారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిర్ యస్ వి నియోజకవర్గ ఇంచార్జి పల్లెపంగ నాగరాజు, గరిడేపల్లి బిఅర్ యస్ పార్టీ అధికార ప్రతినిధి రాం సైదులు, మధు, నందిపాటి నరహరి, బుడిగే సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి




నల్గొండ జిల్లా బ్యూరో

అంకితభావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళ అభ్య ర్థుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. జీవితంలో ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలని, అయితే ఏ రంగంలోనైనా పోటీ సాధారణమని, ప్రత్యేకించి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వ్యాపార రంగంలో స్థిరపడాలనుకుని శిక్షణ పొందిన మహిళ అభ్యర్థులు అంకితభావంతో, కష్టపడి పని చేస్తే తప్పనిసరిగా రాణిస్తారని అన్నారు. ముఖ్యంగా వ్యాపారమనేది నమ్మకం, నాణ్యత, సమయం పై ఆధారపడి ఉంటుందని, వ్యాపార రంగంలో రాణించేందుకు పోటీ ని ఎదుర్కోవాలని, అలాగే నష్ట భయం ఉంటుందని, పెట్టుబడి పెట్టడం ఒకటే మార్గం కాదని, పెట్టుబడి తో పాటు, కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన అభ్యర్థులు లక్ష్యం పెద్దగా ఏర్పాటు మిగతా 6లో

# 66, 67 కొత్తపల్లి శివారు సర్వేనెంబర్ భూమికి మాజీ ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదు

## అధికార పార్టీకి చెందిన కొందరు చేస్తున్న అవాస్తవాలు మాత్రమే

దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో ఆమటి రామాంజనేయులు తండ్రి గురువయ్య వింయం ముసలయ్య తండ్రి చినరామయ్య సాదినేని శ్రీనివాసరావు తండ్రి వెంకట రామయ్యలకు సంబంధించిన సుమారు ఎ.14.28 గుంటల భూమిని మాకు సమాచారం ఇవ్వకుండా వివరణ కోరకుండా ధరణిలో పట్టాలు రద్దు చేయడం హక్కు దారుణమైన మాకు అత్యంత బాధ కలిగించింది. వాస్తవంగా మేము ముగ్గురము అట్టి భూమిని గతంలో ప్రభుత్వ డివిజన్ సర్వే అధికారులతో సర్వే చేయించి, అన్ని నిబంధనలు పాటించి గతంలో నుంచే కూడా రెవిన్యూ రికార్డులలో వస్తున్న విషయాన్ని పరిశీలించాము. విక్రయదారులు అయినా రైతుల వద్ద ఉన్న పాత పట్టాదారు పాస్ బుక్కులను పరిశీలించిన అనంతరమే కొనుగోలు చేయడం జరిగింది. ఆ భూముల కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను ఆధారంగా మా వద్ద ఉన్నాయి. కానీ దామరచర్ల మండల రెవిన్యూ అధికారులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయముతో మా పేరుతో ఉన్న ధరణిలో రిజిస్ట్రేషన్ ను రద్దు చేసినట్లు ప్రకటించారు. చానా అంతేకాక మేము మాజీ ప్రజా ప్రతినిధిని అండగా భూములను పట్టా చేయించుకున్నట్లు తప్పుడు ప్రచారం చేసి మా మనోభావాలను దెబ్బతీశారు. ఆమటి రామాంజనేయులు తండ్రి గురువయ్య పేరు మీద పట్టా ఉన్న ఎ.6.14 గుంటల భూమిని 2022 సంవత్సరమున కొట్టెప్పు పద్మ భర్త సైదయ్య తల వీరప్పగూడెం కొత్తపల్లి గ్రామం జాబ్శెట్టి శ్రీనివాసరావు తండ్రి లక్ష్మీనాయుడు వద్ద కొనుగోలు చేయడం జరిగిందన్నారు ఇందుకు సంబంధించిన ధరణి పాస్బుక్ నెంబరు టి.28070090150 మంజూరు చేసిన పాసుబుక్కు నెంబర్ అన్నారు. అలాగే వింజం ముసలయ్య తండ్రి చిన్న రామయ్య పేరు మీద పట్టా ఉన్న 5 ఎకరాలు 29 గుంటల భూమిని 2020 సంవత్సరంలోన పలువురు ఏసమ్మ భర్త సైదయ్య తాళ్ల వీరప్ప గూడెం గ్రామం నివాసి రాయికింది చిన్నకోటయ్యల వద్ద కొనుగోలు చేయడం జరిగిందన్నారు ఎందుకు సంబంధించిన ధరణి పాస్బుక్ నెంబరు టి 28070090163 గల ప్రభుత్వ మంజూరు చేసిన పాస్ బుక్ నెంబరు ఇందులో ఉందన్నారు. శ్రీనివాసరావు తండ్రి వెంకటరామయ్య పేరు మీద పట్టా ఉన్న రెండు ఎకరాలు ఐదు గుంటల భూమిని 2023 సంవత్సరమున జమ్మి గుంపుల సైదమ్మ



భర్త దుర్గ గుడి గ్రామం వద్ద కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు ఎందుకు సంబంధించిన పాస్బుక్ నెంబరు 70090158 గల ప్రభుత్వం మంజూరు చేసిన పాస్బుక్ నెంబర్ అని అన్నారు.ఇదంతా రెవెన్యూ రికార్డు పహానిలోని 1999 సంవత్సరం నుంచి వస్తుందని రెవెన్యూ రికార్డులను పూర్తిగా పరిశీలించి ప్రభుత్వం పరంగా సర్వే చేయించిన అనంతరమే చలానా చెల్లించి భూమిని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు అయినప్పటికీ సీలింగ్ భూమి అని చెప్పి ఏకపక్షంగా ధరలలోనే పట్టాలను రద్దుచేసి మమ్మల్ని నష్టపరిచారని అన్నారు మాజీ ప్రతినిధి ప్రమేయం ఉన్నదని ఇప్పుడు తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. భూములు కొనుగోలు విషయంలో మాకు జరిగిన అన్యాయం పై నేస్తాలను ఆచరిస్తున్నామని కోర్టులో మాకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆంగోత్ హరి రామ్ నాయక్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ అడిగబాడి కోటిరెడ్డి మాజీ ఎంపీటీసీ సోమసాదిరెడ్డి మాజీ సర్పంచ్ ధనావత్ ప్రకాష్ నాయక్ మాజీ ఎంపీటీసీ గుణకంచి సత్యనారాయణ మాజీ సర్పంచ్ లావూరు శ్రీనాథ్ మాజీ ఎంపిటిసి ధీరావత్ పార్టీ నాయక్ మాజీ ఎంపిటిసి మాలోతు బాలశంకర్ మహి సర్పంచ్ మాజీ సర్పంచ్ రామ్ సింగ్ మాజీ సర్పంచ్ లింగ చెన్నూరు రామిరెడ్డి రఫీ బాయ్ నాగు నాయక్ శ్రీను నాయక్ రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# తాను చదువుకున్న పాఠశాలకు ఆర్థిక సాయం అందజేసిన భాస్కర్

## పాఠశాలకు కుర్చీలు టేబుల్స్ అందజేత



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల అభివృద్ధిలో భాగంగా స్థానిక భాస్కర్ మెడికల్ యజమాని కొండూరు భాస్కర్‌ని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి తాను చదువుకున్న పాఠశాలకు ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో 25వేల రూపాయల నిధులతో కుర్చీలు టేబుల్స్‌ను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్ కు అందజేశారు ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మన గ్రామ పాఠశాలను అభివృద్ధి చెయ్యాలె అనే సంకల్పంతో నా వంతు సహకారం అందజేశానని అంతేకాకుండా గ్రామంలో చాలా మంది దాతలు ఉన్నారని వారంతా ముందుకు వచ్చి వారికి తోచిన సహాయ సహకారాలు అందజేసి మన ఊరు పాఠశాలను అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం దాత కొండూ రు భాస్కర్‌కు పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాసుల వెంకన్న గౌడ్ మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి కొండూరు సాయి ఉపాధ్యాయురాలు మునగపాటి వరమ్మ మామిడి కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి నాయకుల ఆర్థిక సహాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కొండూరు ఫీల్డ్ అసిస్టెంట్ బిచ్చనాయక్ కుటుంబానికి పలువురు నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. బండి శేఖర్ గౌడ్ 11,000, మాజీ ఎంపీటీసీ మారగోని వెంకటయ్య 10,000, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వల్లపు సైదులు యాదవ్ 5,000 రూపాయలు మృతుడు బిచ్యనాయక్ భార్యకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి జహంగీర్, బడేటి జంగయ్య, ఈద కృష్ణ, గూడూరు సలార్జాన్, రాములు, దుబ్బ గిరి, వల్లపు మల్లేష్, బండి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

నాగారం, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ (టిపిఎస్ఏ)నాగారం మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా జె.అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా జి.సంతోష్,కోశాధికారిగా వి.వెంకటేష్ మిగతా కార్యదర్శులను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు అంబేద్కర్ ఈ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యదర్శుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.



# అర్హత గల ప్రతి ఉపాధ్యాయుడు ఓటును నమోదు చేసుకొవాలి

## - యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ

మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హత గల ప్రతి ఉపాధ్యాయుడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటును నమోదు చేసుకొవాలి అని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ ఉపాధ్యాయులకు సూచించారు. మార్చిలో జరుగనున్న ఖమ్మం- వరంగల్- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బుదవారం టీఏస్ యుటిఎఫ్ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు, కొంపల్లి, పలివెల కొరటికల్, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులను కలిసి అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. వచ్చే నెల నవంబర్ 6వ తేదీ వరకు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో నమోదు చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి మరొకసారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థంతో నిజాయితీతో కేవలం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అందుకే వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాములు, గోరంట్ల సుధాకర్, సుధాకర్ రెడ్డి, సంజీవయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి



కోదాడ, మేజర్‌న్యూస్ : ది కోదాడ లారీ అసోసియేషన్ సభ్యులందరం ఐక్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేద్దామని పలువురు ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు. బుధవారం కోదాడలోని అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు తూనం కృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి ప్రధాన సలహాదారులుగా ఆవుల రామారావు, కనగాల నాగేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. వీరితోపాటు 17 మంది కార్యవర్గ సభ్యులను నియమించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీరియల్ విధానానికి కట్టుబడి పని చేయాలని లోడింగ్ విధానం పెంచుకొనుటకు అసోసియేషన్‌ను అభివృద్ధి చేసుకునేందుకు సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యలమందల నరసయ్య, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సహాయ కార్యదర్శి కోటేశ్వరరావు, కోశాధికారి షేక్ బాబా, మాజీ అధ్యక్షులు గుండపునేని నాగేశ్వరరావు, విలాస కవి నరసరాజు, పెద్ది అంజయ్య, గౌస్, లింగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలి

## దళారులను నమ్మి మోసపోవద్దు

## గుర్రంపోడు తహసీల్దార్ కిరణ్ కుమార్



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని గుర్రంపోడు తహసీల్దార్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ప్రారంభించిన సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పత్తిని విక్రయించి మద్దతు ధరను పొందాలని ఆయన అన్నారు.గ్రామాల్లో దళారులు క్వింటాకి వెయ్యి నుండి రూ.1500 వరకు రైతులకు నష్టాన్ని కలిగిస్తూ, తప్పుడు తూకాలతో మోసం చేస్తున్నారని, రైతులు గమనించాలని,ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించాలని ఆయన అన్నారు. సమీప ప్రాంతమైన కొండ మల్లెపల్లిలో పద్మావతి, వేంకటేశ్వర మిల్లులు పత్తి కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు.

# యాసరాని శివ ఆత్మహత్య కేసులో వ్యక్తి రిమాండ్

## చండూరు సిఐ ఏ.వెంకటయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి చెందిన యాసరాని శివ అనే యువకుడి ఆత్మహత్య కేసులో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు చండూరు సిఐ ఏ.వెంకటయ్య, మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 15న మునుగోడుకు చెందిన యాసరాని శివ(24) అనే వ్యక్తి అతని ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడని తెలిపారు. ఇట్టి విషయములో మునుగోడుకు చెందిన పందుల రవితేజ అనే వ్యక్తి నిర్మించుకుంటున్న ఇంటి విషయములో బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వేదింపులను తట్టుకోలేక చనిపోయినాడని మృతినీ తండ్రి యాసరాని వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు వారు తెలిపారు. ఇట్టి కేసును నల్గొండ డిఎస్‌పి కొలను శివరాం రెడ్డి పర్యవేక్షణలో చండూరు సిఐ ఏ.వెంకటయ్య ఆద్వర్యంలో మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లు చాకచక్యంగా కేసును చేదించినందుకు గాను సీఐ ఎస్‌ఐలతో పాటు హెడ్ కానిస్టేబుల్‌లు సైదులు, స్వర్ణనాయక్, కానిస్టేబుల్ రమణారెడ్డి, రామనర్సింహా, హెూంగార్డు జుబేర్ పాషాలను జిల్లా ఎస్పీ అభినందించినారు.

# విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పై అవగాహన సదస్సు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కేంద్రంలోని చింతపల్లి పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్, పోలీసులు, సమాజంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై.బి. యాదయ్య, పోలీస్ సిబ్బంది, స్కూల్ హెడ్మాస్టర్ రామావత్ లక్ష్మి, టీచర్స్ సుందరయ్య, వెంకటయ్య, వినోద్, కృష్ణ, రవి తదితరులు ఉన్నారు.

# ఎం.సి సభ్యులను విస్మరించిన చైర్మన్

## – కొడారి వెంకటేష్



భువనగిరి మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ తీర్మానంతో చట్టం పరిధిలోకి వచ్చిన సంస్ద మేనేజ్మెంట్ కమీటి సభ్యుల పట్ల వివక్ష చూపడం,కనీసం వారికి గుర్తింపు ఇవ్వకపోవడం చాలా విచారించదగ్గ విషయం జిల్లా మేనేజ్మెంట్ కమీటి సభ్యులు కొడారి వెంకటేష్ అన్నారు.భువనగిరి శివారులోని ఒక హోటల్‌లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో సభ్యులను కనీసం సభకు పరిచయం చేయకపోవడం జిల్లా చైర్మన్ నియంతృత్వ పోకడలకు నిదర్శనం అని తెల్పారు.జిల్లా సర్వసభ్య సమావేశానికి సాధరణ సభ్యులతో పాటు 15 మంది జిల్లా మేనేజింగ్ కమీటి సభ్యులు హజరైనా,వారిని వేదిక మీదకు పిలువకపోవడం, సభకు వారిని పరిచయం చేయకపోవడం,వారిని కేవలం సాధరణ సభ్యులుగానే గుర్తించడం చైర్మన్ విజ్ఞతకే, వివక్షతకు నిరదర్శనం అని అన్నారు. తనకు నచ్చిన వారితో అతిధులకు బోకేలు ఇవ్వాడం ,సన్మానించడం సరైన పద్దతి కాదూ అని తెల్పారు.అంతర్జాతీయ సేవా సంస్దగా గుర్తింపు పోందిన సంస్దకు సుమారుగా 200 మంది సభ్యులను పరిచయం చేసిన మాజీ ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశంనకు హజరైనా, వారిని స్టేజి మీదకు పిలువక పోవడం,సంస్దకు తీవ్ర నష్టం కల్గించే విషయం అని తెల్పారు.జిల్లా చైర్మన్ కేవలం తన సమాజీక వర్గానికేఅధిక ప్రాధాన్యత ఇవ్వడం సరైన పద్దతి కాదూ అని తెల్పారు. సంస్దలో బంధు ప్రీతి, రాజకీయ జోక్యాన్ని ప్రోత్సహించడం,సంస్దను తన ఇష్టాను సారంగా నడపడం పైన జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర గవర్నల దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండ గవర్నర్ తగు చర్యలు గైకొనాలని అన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డికి

# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయులు సన్మానం



హాలియా, మేజర్‌న్యూస్ : నూతనముగా ఎన్నిక కాబడిన హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాళ స్వామి చంద్రశేఖర్‌లను హాలియా పెదవుర తిరుమలగిరి సాగర్ మండలాల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘ బాధ్యులు కలిసి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్లు మాట్లాడుతూ మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడుపుతామని చెప్పినారు. అదేవిధంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రకటిస్తూ నాణ్యమైన సేవలను రైతులకు అందించాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో హాలియా పెదవురా తిరుమలగిరి సాగర్ మండల బాధ్యులు మన్యం వెంకటేశ్వర్లు రామావత్ కృష్ణ, వద్యా రాజు, చెన్ను వెంకట్ రెడ్డి, మచ్చ సునీత, కట్టెబోయిన సైదయ్య సీనియర్ నాయకులు బాణాల వెంకటేశ్వర్రావు కోడుమూరు వెంకటరామిరెడ్డి కరుముల శ్రీనివాసరెడ్డి, చింతపల్లి రవీందర్, మద్దెల ప్రసాద్ రామావత్ ప్రశాంత్, షేక్ షర్ఫుద్దీన్, సపవత్ వీరా సింగ్, చంద్రయ్య పాల్గొన్నారు.

# మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి

హాలియా, మేజర్‌న్యూస్ : 29న ఛలో నల్లగొండ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే మాదిగల దర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని హాలియా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ జాతిని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్‌తో ఈనెల 29న మాదిగల ధర్మ యుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ నల్లగొండ జిల్లా కేంద్రంలో జరగబోతుందని హలియా పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ 29న జరిగే సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ భర్తీలు చేపడుతూ మాదిగలకు తీరని అన్యాయం చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని, మాదిగల నోటికాడి ముద్దను లాగేస్తున్న మాదిగ నమ్మకద్రోహి రేవంత్ రెడ్డి అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ అమలు సాధన కొరకు జరగబోయే భవిష్యత్ కార్యాచరణలో మాదిగల సౌమ్యల అవ్వాలని కోరుతూ ఈ సభకు నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి మాదిగ, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున నల్లగొండకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎంఎస్‌పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎంఎస్‌పి అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య రత్న నేషనల్ అవార్డు అందుకున్న సలికినేని జీవ





దేవరకొండ, మేజర్‌న్యూస్ : నానీల కెరటాలు పుస్తకం రచించిన సలికినేని జీవ దేవరకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో తేదీ 2015 సంవత్సరంలో ఆవిష్కరించడం జరిగింది. ఇద్ధంపల్లి గ్రామం దేవరకొండ మండలం నల్లగొండ జిల్లా చెందినటువంటి పలికినేని ఎల్లమ్మ చంద్రయ్య దంపతులకు నాలుగవ కుమారుడు సలికినేని టైగర్ జీవ నానీల కెరటాలు పుస్తకాన్ని ఆయన సొంత ఆలోచనతో సమాజంలో జరుగుతున్నటువంటి విషయాలను లోటుపాట్లను ఒక మానవుడు మంచి మనసుతో పేరు ప్రకాయతలు సమాజానికి సేవ చేయాలి చిన్న లను ప్రేమించాలి పెద్దలను గౌరవించాలి తల్లిదండ్రులను పూజించాలి గురువును గౌరవించాలి మన పుట్టుక పదిమందికి ఆదర్శంగా నిలవాలి సమాజ సేవకై అంకితభావం కలిగి ఉండాలని అనేక మంచి విషయాలు ఆ పుస్తకంలో పొందుపరిచారు. సలికినేని జీవ వ్యక్తి గతంగా ఆయన వృత్తి రీత్యా చిత్రకారుడు కళా నైపుణ్యం కలిగిన వ్యక్తి అంతేకాకుండా ఆయన కవిగా ఈ దేవరకొండ ప్రాంతంలో పకృతి సంపదను వనరులను మానవుడు ఏ విధంగా ఉపయోగించుకోవాలి మానవాళి మనుగడకు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పచ్చని చెట్లు పకృతికి మెట్లుగా ఉండాలి. పరిపాలిస్తున్న ప్రభుత్వాలన్నీ పేదలకు ఉచిత విద్య వైద్యం ఆరోగ్యం అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఈ పుస్తకంలో రాయడం జరిగింది. ఈ యొక్క పుస్తకాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆ యొక్క పుస్తకంలో ఉన్న మంచిని 10 మందికి పంచి జ్ఞానాన్ని అందించిన మహాకవిగా గుర్తింపు పొందడం జరిగింది జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వారు ఇతను రాసిన రచనలను గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా కేంద్రంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, చేతుల మీదుగా నానీల కెరటాలు పుస్తకాన్ని సమాజానికి అందించిన సందర్భంగా కవిగా గుర్తించి బహుజన నేషనల్ సాహిత్య అకాండమీ వారు అవార్డు బహుకరించడం జరిగింది. ఈ అవార్డుతో నాకు మరింత బాధ్యత పెరిగింది భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని ఆయన తెలియజేశారు.

సూర్య



# కోదాడ సబ్ కోర్టు జడ్జిగా కే.సురేష్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ సబ్ కోర్ట్ జడ్జిగా కే సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జిగా చేస్తూ పదోన్నతి పై సబ్ జడ్జిగా కోదాడ కోర్టుకు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకుస్వాగతం పలికారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు రెగ్యులర్ జడ్జిగా రావడం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఆర్.కె.మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహా రావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలువేరు వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులువై సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, తమ్మినేని హనుమంతరావు, శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీధర్, వెంకటేశ్వర్లు, నవీన్, హేమలత పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కలెక్టరేట్ ముట్టడి

**– ఉప్పల శాంతి కుమార్**



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃఫీజు రియంబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ విడుదల పై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేఖంగా బుదవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ఆద్వర్యంలో విద్యార్దులతో కలసి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమమును నిర్వహించారు.ఈ సందర్బంగా పోలీస్‌లకు, విద్యార్దులకు తోపులాట జరిగినది.అనంతరం శాంతి కుమార్ మాటలాడుతు ఫీజు రియంబర్స్‌మెంట్ చేయకపోతే విద్యార్దులు ఎలా చదువుకుటంఆరని అన్నారు. ప్రభుత్వాలు మారిన విద్యార్దుల జీవితాలు మారడంలేదూ అని అన్నారు.ఈ బకాయలను ఈనెల 27వ తేదిలోప విడుదల చేయకపోతే 'చలో ఇందిరా పార్క్' వేలాది మంది విద్యార్దులతో కలసి హైద్రాబాద్‌ను దిగ్బందం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్బంగా విద్యార్దుల నాయకుల డిమాండ్ మేరకు కలెక్టరేట్ పాలన అధికారులు విద్యార్దుల వద్దకు వచ్చి సమస్యలను విని సమస్యలతో కూడిన వినతి పత్రంను తీసుకున్నారు.సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ,సహయ కార్యదర్శి మారపాక లోకేష్, చందు,సాయి చరణ్,ఉదయ్ కిరణ్,సుమన్,విల్సన్, రజిత, ప్రవళిక, సోనీ, రాజశేఖర్ పాల్గోన్నారు.

# నేరేడుచర్ల సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా కొదమగుండ్ల నగేష్

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా కొదమగుండ్ల నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. మంగళవారం దిర్శించర్ల గ్రామంలో జరిగిన ఆ పార్టీ పట్టణ మహాసభలో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే రోజుల్లోనే విద్యార్థి సమస్యల పై ఆందోళన పోరాటాలు నిర్వహించి ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో డివిజన్, జిల్లా నాయకునిగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం తర్వాత కాలం సిపిఎం నేరేడుచర్ల శాఖ కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం హుజూర్ నగర్ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తూ, కార్మిక సమస్యలపై కూలీ, భూమి, ఉపాధి, సంక్షేమ పథకాల అమలుకు పోరాటాలు నిర్వహించి, వ్యవసాయ



కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా, పూర్తి కాలం సిపిఎం పార్టీ కార్యకర్తగా నేటికీ కొనసాగుతున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత సిపిఎం పార్టీ 2016లో నిర్వహించిన సిపిఎం మహాజన పాదయాత్రలో సభ్యునిగా ఆరు నెలల కాలంలో 4200 కిలోమీటర్లు రాష్ట్రం మొత్తం తిరిగి, రాష్ట్రంలో ప్రజల స్థితిగతులు వారి సమస్యలు తెలుసుకోని తర్వాతి కాలంలో ప్రజా పోరాటాలు నిర్వహించామన్నారు. సిపిఎం పట్టణ మహాసభలో కార్యదర్శిగా ఎన్నుకున్న ప్రతినిధులకు, కమిటీ సభ్యులకు, ప్రజలను కలుపుకొని రానున్న కాలంలో నేరేడుచర్ల పట్టణంలో పేదల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం రానున్న కాలంలో పట్టణ పరిధిలోని అన్ని గ్రామాలకు ఆవాస గ్రామాలకు విస్తరించే విధంగా కృషి చేస్తామని కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతామన్నారు.

# మాజీ కౌన్సిలర్ సాజిదా బేగాని పరామర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని ఇస్లాంపురం కాలనికి చెందిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్ తల్లి మాజీ వార్డు కౌన్సిలర్ సాజీదా బేగం అనారోగ్యంతో బాధపడుతూ పట్టణంలోని శ్రీ సాయి వెంకటేశ్వర సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బుధవారం పట్టణంలోని శ్రీ సాయి వేంకటేశ్వర సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చేరుకోని సాజీదా బేగం కుటుంబ సభ్యులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను కోరిన ఎమ్మెల్యే బాలునాయక్. వారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ జాని యాదవ్, యువజన రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, బాబు రామ్‌నాయక్ పాల్గొన్నారు.

## అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు నిరసన వ్యక్తం చేసి

# కంపెనీని వెంటనే విరమించుకోవాలని డిమాండ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండల కేంద్రంలోని కొమ్మాయిగూడెం మధ్యలో నెలకొల్ప తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణలో మండలంలోని వివిధ గ్రామాలల్లోని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా ప్రజలు, కార్మికులు కర్షకులు రైతులు,విద్యార్థులు, మేధావులు, న్యాయవాదులు అందరూ అభిప్రాయాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకతను వ్యక్తం చేశారు. వెంటనే అంభుజా సిమెంట్ కంపెనీ నెలకొల్పాలని ఆలోచన విరమించుకోవాలని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. జనం నివసించే ప్రాంతాలకు దగ్గరలో నెలకొల్పాలని ఆలోచన సరికాదని సిమెంట్ కంపెనీ పొల్యూషన్ గాని కెమికల్ పొల్యూషన్ వాయు పొల్యూషన్ నీటి పొల్యూషన్ విపరీతంగా ఉండడం జరుగుతుందని ప్రజలు జీవనం విధానంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని వెంటనే ఈ కంపెనీ విరమించుకోవాలని, రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ఆలోచన చేస్తే ఎంతటి వరకైనా పోరాడి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని, కోర్టు నూతన బిల్డింగు కంపెనీకి 500 మీటర్ల సమీపంలో ఉందని నూతన కోర్టు భవనాన్ని శంకుస్థాపన చేయనున్నామని ఏడు మండలాల నుండి వందల సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. అంబుజా సిమెంట్ కంపెనీ నెలకొల్పాలని ఆలోచన విరమించుకోవాలని, రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు.



# ఆదర్శ పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈవో



మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల హాజరు పట్టిని పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు రాస్తున్న ఎస్ఏ 1 పరీక్షను పరిశీలించి నిర్వహణ ఏర్పాట్లను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం

# నేరేడుచర్ల మండల అధ్యక్షుడుగా తునికిపాటి మల్లాచారి

## నియామక పత్రం అందజేసిన ధనుంజయ నాయుడు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : బీసీ సంక్షేమ సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన తునికిపాటి మల్లాచారిని నియమిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో మల్లాచారికి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియ మిస్తూ నియామక పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో ఎక్కువ మార్కులు వచ్చిన బీసీలకు ఉద్యోగాలు రాకుండా అతి తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణాల వరకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయనిఈ యొక్క రిజర్వేషన్లు బీసీలకు ఉరితాళ్లుగా మారాయని, ఆరు శాత ఉన్న ఓసీలకు 10% రిజర్వేషన్ ఉండటం వల్ల, అప్లై చేసుకున్న ప్రతివారికి ఉద్యోగం లభించింది అని, అందువల్ల జీవో నెంబర్ 29ని రద్దు చేయాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బిసి ఈబీసి మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి 7,500 కోట్ల బకారులు వెంటనే చెల్లించాలని చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని జీవో నెంబర్ 29 రద్దుచేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని స్కైవర్లు ప్లై ఓవర్లు కట్టడానికి ఎమ్మెల్యే ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కొనుకోవడానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థుల స్కాలర్షిప్ లకు డబ్బులు ఉండవా అని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామన్నారని యువతులకు ఎలక్ట్రానిక్ స్కూటీలు ఉచితంగా అందిస్తామన్న పథకం అటకెక్కిపోయిందని అలాగే గురుకులాల్లో మెరుగైనవసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గానికి రెండు గురుకులాలు ఏర్పాటు చేయాలని కాలేజీ హాస్టల్స్ జిల్లా కేంద్రంలో పాటు హైదరాబాదులో కలిపి మరో నాలుగు వందల హాస్టల్లు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తునికి పాటి మల్లాచారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకి రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ జిల్లా ఇన్చార్జి మోడేపల్లి కృష్ణమాచారి జిల్లా కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జగన్నాథ చారి యువజన సంఘం తుంగతుర్తి జానకి రామాచారి పాల్గొన్నారు.

# జీనియస్ స్కూల్‌లో "ఇన్వేస్టేచర్ సెర్మని"



భువనగిరి, మేజర్‌న్యూస్ ః విద్యార్థి విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను పెంపోందించుకోవాలని స్కూల్ కరస్పాండెంట్ డా॥బి.సూర్య నారాయణ రెడ్డి అన్నారు. బుదవారం భువనగిరి పట్టణంలోని జీనియస్ పాఠశాలలో జరిగిన విద్యార్ధుల ఇన్వేస్టేచర్ సుర్మని కార్యక్రమములో పాల్గోని పాఠశాల క్యాప్టెన్,వైస్ క్యాప్టెన్, గ్రూప్ క్యాప్టెన్,వైస్ క్యాప్టెన్‌గా ఎన్నికైన విద్యార్ధిని విద్యార్ధులకు బ్యాడ్జెస్‌లను అందజేసారు. అనంతరం వారిని అభినందించారు.విద్యార్ధులు క్రమశిక్షణతో ముందుకు పోతే వారు అనుకున్న లక్ష్మాలను ఆధిరోహించవచ్చునని తెల్పారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ స్వర్ణలతచే.ఓ జి.రవి,అకాడమిక్ ఇంచార్జ్ జయేష్ పాల్గోన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్‌లను నియమించాలి

## వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు అదేవిధంగా రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రి పదవి భర్తీ చేయాలన్నారు అదేవిధంగా ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలలలో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి మైసోల్ల నరేందర్ పట్టణ నాయకులు ఏసోఫ్ చేగూరి లక్ష్మణ్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సభ్యత్వ నమోదు

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలో ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున కొనసాగుతుంది. వివిధ పత్రికల్లో చానల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నల్గొండలో టియుడబ్ల్యూజే, ఐజెయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులు సభ్యత్వాలను స్వీకరించారు. మరో రెండు రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తికానున్నట్లు జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. నల్గొండ పట్టణంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ సభ్యులు, అడ్‌హక్ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు పిట్టల రామకృష్ణ, మాదరి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మదనాచారి పాల్గొన్నారు.



# ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్



మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీ క కొమురం భీమ్ అని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్‌నాయక్ ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. మంగళవారం కొమురం భీమ్ జయంతి సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ పోరాట పం థానే చివరకు సరైన మార్గమని, తన జాతి ప్రజలను విముక్తి చేస్తుందని అక్షరాల నమ్మిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ అని ఆయన కొనియా డారు. ఆదిలాబాద్ అడవుల్లో భీం పోరాటం జరిగి నేటికి 72 ఏళ్లు పూర్తి కావస్తున్నదని స్వయంపాలన కోసం ఉద్యమిస్తున్న ఆదివాసీ సమాజాలను క్రూరంగా అణచివేస్తున్న ప్రభుత్వాలు కండ్లముందు కనబడుతున్నాయన్నారు. దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్‌లు, తిరుగుబాటు చేశారని జల్, జంగల్, జమీన్ కోసం కొమురం భీమ్ అనేక సాయుధ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆదివాసీ భూరక్షణ చట్టం 1/70 చట్టాన్ని అమలుపర్చడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ కాలనిలో ఏర్పాటు చేసిన పట్టణ ఫారెస్ట్ కార్యాలయం నుంచి పర్వతాలు చెరువు వరకు నిర్మించే సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్. అనంతరం ఎమ్మెల్యేని వార్డు కౌన్సిలర్ భూదేవి సైదులు శాలువాతో సత్కరించారు. గత పాలకులు వార్డులలో ఎటువంటి అభివృద్ధికి తోడ్పడలేదని తన దృష్టికి రావడంతో కాలనీవాసుల సమస్యలు తీర్చడం కోసం సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. దేవరకొండ పట్టణంలోని పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని, పాఠశాలలోని, సదుపాయాల, చెత్త,మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్ని, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ ఎం.డి.రహాత్ అలీ, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ జాని యాదవ్, వార్డు కౌన్సిలర్లు భూదేవి సైదులు, డి.సి.శ్రీను, కాంగ్రెస్ నాయకులు శిరంధాష్ కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ కొంఢ్ర శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగడిమరి రఘురాములు, కౌన్సిలర్ జయ ప్రకాష్, ఉమామహేశ్వర్, యువజన విభాగ నాయకులు బాబు రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత జన సమాఖ్య జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా కర్నాటి పురుషోత్తం




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : చేనేత జన సమాఖ్య రాష్ట్ర కార్యాలయంలో యాదాద్రి జిల్లా చేనేత జన సమైక్య కార్యవర్గ సమావేశమై నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్ ,యాదాద్రి జిల్లా గౌరవ అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కర్నాటి పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా రాపోలు సత్యనారాయణ, మిరియాల నాగార్జున, ప్రధాన కార్యదర్శిగా అటిపాముల మహేందర్, సహాయ కార్యదర్శిగా ఈ పూరి విష్ణు, కోశాధికారిగా బింగి భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా ఏలే శ్రీనివాస్, గజ్జల రామకృష్ణ, గంజి చంద్రయ్య, కూరపాటి అంజయ్య, ఇమ్మటి ఈశ్వర్, కర్నాటి జనార్ధన, సంగిశెట్టి లక్ష్మీనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బుద్ధగయలో బుద్ధవనాన్ని ప్రమోట్ చేయండి

# బుద్ధగయ బౌద్ధ పర్యాటకుల్ని బుద్ధవనానికి తీసుకురండి

## ట్రావెల్ ఏజెంట్ల సమావేశంలో

## టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ : ఆచార్య నాగార్జునుడు నడయాడి, మహాయాన బౌద్ధాన్ని ప్రచలితం గావించి, మాధ్యమిక బౌద్ధ తార్కిక విధానాన్ని ప్రచారం చేసిన, నాగార్జునసాగర్‌లో అలనాటి బౌద్ధ సంస్కృతిని ఈ తరానికి తెలియ చెప్పటానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనానికి, బుద్ధగయను సందర్శించే బౌద్ధ పర్యాటకుల్ని తీసుకురావాలని స్థానిక ఆనంద్ ఇంటర్నేషనల్ హోటల్ లో ఏర్పాటు చేసిన ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ, చైర్మన్, పటేల్ రమేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఆఫ్ బుద్దిస్ట్ టూర్ ఆపరేటర్స్ (ఏబిటిఓ) సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్ర జూపల్లి కృష్ణారావుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకం మునుపెన్నడూలేనంతగా ఊపందు కుందని, బుద్దిస్ట్ సర్క్యూట్‌తో పాటు బౌద్ధ పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి తాము ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బుద్ధవనం బుద్దిస్ట్ ఎక్స్పర్ట్ కన్సల్టెంట్ డా. ఈమని శివనాగిరెడ్డి నాగార్జునసాగర్ లోని బుద్ధవనం వీడియోను ప్రదర్శించిన అనంతరం, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బుద్ధవనం ప్రత్యేకతలను వివరించారు. ఏబీటీవో జనరల్ సెక్రెటరీ, హంస హాలిడేస్ అధినేత, కౌలేష్ కుమార్ బౌద్ధగయ, బుద్ధవనానికి మధ్య పర్యాటక అనుసంధానాన్ని ఏర్పాటు చేసి, బుద్ధగయలో బుద్ధవనం గురించి విస్తృత ప్రచారం గావించాలన్నారు. బుద్ధగయలోని ట్రావెల్ ఏజెంట్లు టూర్ ఆపరేటర్ల కోసం త్వరలోనే బుద్ధవనానికి ఒక పరిచయ పర్యటనను(ఫామ్ టూర్) ఏర్పాటు చేస్తామని, హాజరైన వారిని బుద్ధవనం సందర్శనకు పటేల్ రమేష్ రెడ్డి ఆహ్వానించారు.

***మహా బోధి దేవాలయంలో రమేష్ రెడ్డి***

మహా బోధి దేవాలయ నిర్వహణ కమిటీ టీజీటీడీసీ చైర్మన్ ను, ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ దర్శనం గావించి, బుద్ధగయ దేవాలయ విశేషాల పుస్తకాన్ని, బుద్ధుని ప్రతిమను బహుకరించారు.

***రాజగృహ సందర్శించిన టిజిటిడిసి చైర్మన్***

ఏబిటిఓ ప్రధాన కార్యదర్శి కౌలేష్ కుమార్, రాజగృహలో, బుద్ధుడు నివసించిన, విహరించిన స్థావరాలను చూపించిన అనంతరం, రమేష్ రెడ్డి నలందాలోని ప్రాచీన బౌద్ధ విశ్వవిద్యాలయాన్ని, హ్యుయాన్ త్సాంగ్ హాలును, నవ నలంద మహా విశ్వవిద్యాలయాన్ని, బౌద్ధ ప్రదర్శనశాలను, బౌద్ధ కట్టడాలు అవశేషాలను సందర్శించగా, వాటి విశిష్టలను, చారిత్రక వివరాలను ఆయనకు శివ నాగిరెడ్డి వివరించారు.

# అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి

## మాజీ ఎంపీటీసీ వీరా నాయక్



దామరచర్ల, మేజర్‌న్యూస్ : కెజేఆర్ కాలనీ గ్రామపంచాయతీలో పరిధిలో రైతులు, సుమారు 500 ఎకరాల వరిపంట వేయడం జరిగింది. భారీ వర్షాలు, తుఫాన్ రావడం వల్ల రైతులు వేసిన వరి పంట నేలపాలు కావడం జరిగింది. కెజెఆర్ కాలనీ గ్రామపంచాయతీలో సుమారు 800 మంది రైతులకు వరి పంట నష్టం వాటిల్లడం వాళ్ళ వారి కుటుంబాలు రోడ్డు బారిన పడ్డాయి ఆర్థికంగా దెబ్బ తిన్నారు. వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి అప్పు తెచ్చి పంట పెట్టుబడి వడ్డీ కట్టలేక రుణమాఫీ కాక ఇబ్బంది పడుతున్న రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి.పంట నష్టం కింద ఎకరానికి సుమారు రు.50,000 ప్రభుత్వం కేటాయించాలి. కాలనీ మాజీ ఎంపీటీసీ ధనావత వీరా నాయక్ ప్రతి రైతు పొలాల్లో తిరిగి చూడడం జరిగింది. వ్యవసాయ అధికారులు స్పందించి పంట నష్టం నివేదికను పంపించి, కాలనీలో ఉన్న రైతుల యొక్క క్రాప్ డామేజ్‌ని గుర్తించి వారికి న్యాయం చేయలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారితోపాటు మాజీ సర్పంచ్ జానియా నాయక్ అమ్రు నాయక్ వార్డు మెంబర్ నాగనాయక్ లిమానాయక్ హనుమ నాయక్ హరి నాయక్ బుజ్జి భారతి తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ముగిసిన కార్యశాల తరగతులు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ విభాగం వారు మ్యాట్ అండ్ సిము లింక్ కార్యాల తరగతులు గత మూడు రోజుల నుండి కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ క్లాసులు బుధవారంతో ముగిశాయి. ట్రైనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఈ టెక్నాలజీని ప్రస్తుతం అన్ని రంగాలలో వినియోగించడం జరుగుతుందని ఈ శిక్షణ తరగతులను మూడు రోజులపాటు నిర్వహించినందుకు కళాశాల వారు అభినందించారు. ట్రైనింగ్ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యశాలలో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థినులకు తమ సంస్థలో ఇంటర్న్‌ల్ షిప్ అవకాశం కల్పిస్తున్నట్లు కంపెనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, విభాగాధిపతి డాక్టర్ మొహమ్మద్ అజాజ్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దతు ధర కన్నా తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాణాలపై ఒకటికి రెండుసార్లు తెలియజేయాలని చెప్పారు. ఏనుగులదోనికి చెందిన రైతు ధనుంజయ్ తాను 20 క్వింటాళ్ల పత్తిని తీసుకురావడం జరిగిందని, ప్రతిరోజు వర్షం కురుస్తున్నందున తేమ ఎక్కువగా ఉన్నందున పత్తిని ఆరబెట్టేందుకు అవకాశం లేనందున కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మార్కెటింగ్, వ్యవసాయ, సీసీఐ, రెవెన్యూ అధికారులందరూ రైతులకు మద్దతు ధర వచ్చేందుకే పని చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చౌడంపల్లిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ ఉన్న ధాన్యం రాశులను పరిశీలించడమే కాకుండా, తేమశాతాన్ని తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఎప్పుడొచ్చారని ?ఎన్ని క్వింటాళ్ళు తెచ్చారని ?అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26 వరకు వర్షాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు లేనప్పుడు వరి ధాన్యాన్ని ఆరబెట్టి వెంటనే అమ్మాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నార్కెట్‌పల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి సరఫరా చేసిన గన్ని బ్యాగులు, తూకం కొలిచే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, లారీలు తదితర వివరాలన్నీ ఆరా తీశారు .వర్షానికి ధాన్యం తడవకుండా ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం కొనుగోలుకు వచ్చిన కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ సిపిఓ కృష్ణారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, వరలక్ష్మి కాటన్ మిల్లు యాజమానులు శ్రీధర్ రెడ్డి, కల్పన,ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు



కోదాడ, మేజర్‌న్యూస్ : పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కోదాడలోను ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పట్టణ పోలీస్ స్టేషన్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ రాము విద్యార్థులకు వివిధ రకాల ఆయు ధాలను చూపుతు వాటి పనితీరును వివరించారు. చట్టాల పై అవగాహన కల్పించి పోలీస్ అధికారులు, సిబ్బంది విధులను వివరించారు. డయల్ 100, నేరాల నియం త్రణలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యతను మహిళల రక్షణకు షీ టీమ్స్, శాంతి భద్రతల పరిరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్ననాటి నుంచే విద్యా ర్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



గుండాల మండల కేంద్రానికి చెందిన కొడపర్తి వెంకటేష్, ఈరోజు మరణించినారు. నిరుపేద కుటుంబం కాబట్టి ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ గారికి విషయం చెప్పగానే స్పందించి పేద కుటుంబాలని ఆదుకోవాలని ఉద్దేశంతో వెంటనే ఆదేశించి గుండాల గ్రామ కార్యకర్తల సమక్షంలో ఆర్థిక సహాయము పంపినారు. గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : స్థానిక నేరేడుచర్ల మండలలో ప్రభాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల లోని వెంకటరమణ సినిమా థియేటర్‌లో కేక్ కట్ చేసి అనంతరం పోస్ట్ ఆఫీస్ దగ్గర వృద్ధులకి పండ్లు పంపిణి చేసినారు.ఈ సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ మండల అధ్యక్షులు కాల్వ సైదులు నాయుడు మాట్లాడుతూ తెలుగు సినిమా స్థాయిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన స్టార్ ప్రభాస్ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అజయ్, విజయ్, రామకృష్ణ, శ్రీకాంత్, మురళి, ఉదయ్, కర్ణాకర్, అశోక్, అభిలాష్ పాల్గొన్నారు.



# అంకితభావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవాలని, అలాగే వ్యాపారంలో వ్యాపారం ప్రారంభించిన వెంటనే ఎక్కువ లాభాలు రావాలని ఆశపడకుండా, దశలవారీగా అంచెలంచెలుగా పైకి ఎదగాలని, అవకాశాల కోసం వెతుక్కుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన టైలరింగ్ ఎంబ్రాయిడరీలలో శిక్షణ పొందిన 88 మంది మహిళ అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ ఈ. రఘుపతి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటివరకు సుమారు 5000 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల టైలరింగ్ ఎంబ్రాయిడరీలో 88 మంది మహిళఅభ్యర్థులలు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ విడత శిక్షణలో భాగంగా పురుష అభ్యర్థులకు సీసీటీవీలో 13 రోజుల శిక్షణ, ఏసీ మరమ్మతులపై 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నల్గొండ శిక్షణ కేంద్రంలో సొంతంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో చెట్టును నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి







మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయ పక్కన ఉన్న మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలోని వేప చెట్టును ఎలాంటి అనుమతులు లేకుండా నరికి వేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈవో వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వేప చెట్టు విద్యార్థులకు నీడనిస్తుందని ఆ నీడలోనే విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తున్నారని చదువుకుంటున్నారని అలాంటి చెట్టును పాఠశాలకు సెలవు ఉన్న రోజున ఎటువంటి అనుమతులు లేకుండా నరికి వేయడం దారుణం అన్నారు. నరికిన మొద్దులను అమ్మే ప్రయత్నం చేస్తుండగా కార్యదర్శి జోక్యం చేసుకోవడంతో అమ్మకాన్ని నిలిపివేశారని అధికారులు వెంటనే స్పందించి చెట్టు నరికిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శివ, ముస్తఫా, చందు, యశ్వంత్, నాగరాజు, రవి, వాసు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ నుండి జిల్లా మహిళా సాధికరత బృందం, సఖీ కేంద్రం, జిల్లా బాలల పరిరక్షణ కేంద్రం వాళ్ళు మహిళాలకు సంబంధించిన హక్కులు లింగ వివక్షత, బాల్య వివాహాలు జరగకుండా, గృహ హింస చట్టాలు, పోక్సో చట్టం, దత్తత ప్రక్రియా గురించి, అనాథ పిల్లలకు స్పాన్సర్ షిప్ గురించి బాలల హక్కులను వివరించారు. ఇందులో బాగంగా అత్యవసర సమయములో ఉపయోగించు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్‌లు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 181, 1098, వృద్ధులకు 14567, సైబర్ క్రైమ్ 1930, గురించీ చెప్పరు. ఈ కార్యక్రమములో సఖి కేంద్రం సీయే లావణ్య, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు భార్గవి, నిఖిత, ఫైనాన్షియల్ లిటరసీ మనీషా, జిల్లా బాలల పరిరక్షణ కేంద్రం సోషల్ వార్కర్ శ్వేత, గ్రామ కార్యదర్శి అరుణ్, అంగన్‌వాడీ టీచర్లు సరిత, భాగ్య పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చివ్వేంల, మేజర్‌న్యూస్ : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటీసీ చింతమల్ల రమేష్. అన్నారు. బుధవారం మండల పరిధిలోని తుల్జారావు పేట, మోదీన్ పురం గ్రామాల్లో సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని 17 శాతం మ్యాచరు ఉండేలా కొనుగోలు కేంద్రానికి తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని వచ్చి మద్దతు ధర పొందాలని వారు రైతులకు సూచించారు రైతుల ముందుగానే ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకువచ్చి ఓటిపి తీసుకున్న వచ్చిన తర్వాత ధాన్యం కాంటావేయడం జరుగుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ పి యం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తి పాక వెంకటేశ్వర్లు, వేణుదర్ రంగనాయక్, బాలు, విబికె.భద్రమ్మ, అధ్యక్షురాలు లక్ష్మి, కమిటీ మెంబర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** రైతులు ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు



కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తెలిపారు. బుధవారం కొమరబండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ 17 కు మించి తేమ శాతం ఉండరాదని రాళ్లు, మట్టి పేల్లలు, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ వాజిద్ అలి, వ్యవసాయ అధికారి రజిని, వైస్ చైర్మన్ బూడిగం నరేష్, కౌన్సిలర్ మామిడి రామారావు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గుజ్జా బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** మండలంలోని మక్తఅనంతారం, వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, కొండమడుగు, నెమురగోముల గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఎలాంటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, కొనుగోలు కేంద్రాల వద్ద తమ సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతులు అందరూ ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకరావలని కోరారు.రైతులను ఎలాంటి ఇబ్బందులు తలేత్తిన వెంటనే తన దృష్టికి తీసుకురాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,డైరెక్టర్లు వాకిటి సంజీవా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అంజి రెడ్డి, కృష్ణ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటి డైరెక్టర్ కొలిచెలిమే శ్యామ్,నాయకులు పాండు రంగం, ఆముదాల పాండు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



**భూదాన్‌పోచంపల్లి :** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వము కొనుగోలు



చేస్తుందని జూలూరు పిఎసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్ అన్నారు. బుధవారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి, జగత్ పల్లి, పెద్దగూడెం, కప్రాయపల్లి, పెద్ద రావులపల్లి గ్రామాలలో జూలూరు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతిగ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల చరిత్రలో రెండు లక్షల రుణమాఫీ అందించిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు.రుణమాఫీలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను త్వరలోనే పూర్తి చేసి రుణమాఫీ అందించే విధంగా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికను రూపొందించిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి విధంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ డైరెక్టర్ రేణిగుంట్ల లాలయ్య యాదవ్, కుక్క దానయ్య, సహకార సంఘం సీనియర్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి మాజీసర్పంచులు హరీష్ యాదవ్, ఎల్లారెడ్డి, పద్మారెడ్డి, రేణుక నర్సింగరావు, గోడల ప్రభాకర్, మట్ట బాలమణి సుదర్శన్, ఎంపీటీసీలు, రైతులు, సీఈవో రెబ్బస్ నరసింహ, భూషణ్, మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్ చారి, బుచ్చిరెడ్డి, కందాల యాదిరెడ్డి, నర్సిరెడ్డి, కాసుల అంజయ్య, రంగ విశ్వనాథం, దయాకర్, నరసింహ, మక్తాల గోవర్ధన్, ఏనుగు దర్శన్ రెడ్డి, మోటే బాలు, సిబ్బంది పాల్గొన్నారు.







**నూతనకల్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండిం చిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొను గోలు చేస్తుందని రైతులు ఆరబెట్టిన, నాణ్య మైన, తేమ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. సన్న రకం వడ్లకు ప్రభుత్వ మద్దతు ధరతో పాటుగా అదనంగా క్వింటా కు 500 రూపాయల చొప్పున బోనస్ ను ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అకాల వర్షం కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకు చెక్కులు అందజేత..గత కొద్ది రోజుల క్రితం కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన మండల పరిధిలోని మాచినపల్లి,భాగ్య తండా, యడవెల్లి గ్రామాలకు చెందిన 9 మంది బాధిత రైతులకు 4,83,500 రూపాయల చెక్కులను అందజేశారు. ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరికలు.. కాంగ్రెస్ పార్టీ అనుస రిస్తున్న ప్రజా పాలనకు ఆకర్షితులై మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన జటంగి ప్రవీణ్,బొజ్జ వీరస్వామి,బొజ్జ నాగయ్య,బొజ్జ వెంకటేష్ లతోపాటు మరికొంతమంది కార్యకర్తలను ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనకల్ మండలంతో పాటు నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు కట్ట మల్లారెడ్డి, పన్నాల రమా మల్లారెడ్డి,దరిపెల్లి వీరన్న, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,సురికంటి చంద్రారెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి,పగిళ్ల అశోక్ రెడ్డి, లింగాల రామచంద్రయ్య, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి నాంపల్లి మర్రిగూడ మూడు మండలాల రైతులు సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాల్ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ వేణు గోపాల్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ చింతపల్లిలో నాలుగు జిన్నింగు మిల్లులు, మర్రిగూడ మండలంలో రెండు జిన్నింగు మిల్లులు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఖరీఫ్ మార్కెట్ సీజన్ 2024- 25 ప్రభుత్వం పత్తికి మద్దతు ధర 7,521 ప్రకటించిందని ఆయన అన్నారు. ఈసిసిఐ వారు నాణ్యత ప్రమాణాలతో కూడిన పత్తిలోని తేమశాతం 8 శాతం నుండి 12% లోపు ఉన్న పత్తి మాత్రమే కొనుగోలు చేస్తారని వారు తెలిపారు. రైతులు తమరు పండించిన పత్తిని ఆరబెట్టు కొని మీ మండల వ్యవసాయ అధికారి ఏవో లేదా ఏఈఓ దగ్గర తేమశాతం నిర్ధారించుకొని మీ దగ్గరలోని ఏదైనా జిన్నింగ్ మిల్లు నందు ఏర్పాటుచేసిన సిసిఐ కేంద్రములకు తీసుకొని పోవాలని వారు సూచించారు.మీరు ఏలాంటి పత్తి బ్రోకర్లకు పత్తి తక్కువ ధరకు అమ్మకం చేయరాదని వారు తెలిపారు. సిసిఐ కొనుగోలు కేంద్రంలో వివరాలు పత్తి అమ్మకం వివరాలు తదుపరి తక్ పట్టి పేమెంట్ ఇతర వివరాల కొరకు వాట్సాప్ హెల్ప్ లైన్ నెంబర్.8897281111. ఇట్టి ప్రకటన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాటన్ పరిచెస్ ఆఫీసర్ మాల్ పత్తి కొనుగోలు కేంద్రం వారు తెలిపారు.

# గంట పెంటయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గ్రామస్తులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన గంట పెంటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వీరు గతంలో 30 సంవత్సరాలు గ్రామపంచాయతీ వర్కర్ గా పనిచేశారు. పెంటయ్యది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న విషయాన్ని గ్రామస్తులు తెలుసుకొని వారి కుమారులైన గంట వీరయ్య, గంట వెంకన్న లకు 16 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, రవిశంకర్,రామకృష్ణ,రాచకొండ అయోధ్య, పాండవుల లింగయ్య, గంట మధుసూదన్,పిల్లలమర్రి అశోక్,మధుకర్,లింగరాజు, రామస్వామి, నరేష్, గోపయ్య, మల్సూరు,హరికృష్ణ, వీరయ్య, సోమలింగయ్య పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య విరుద్ధం

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు



నూతనకల్, మేజర్‌న్యూస్ : దేశంలో జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య విరుద్ధమని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ తోట్ల మల్సూర్ స్మారక భవనంలో బొజ్జ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ(ఎం) 8వ మండల మహాసభలలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోడీ ఎన్నికలపై తెచ్చిన నూతన విధానం జమిలి ఎన్నికల విధానమని ఒకే దేశం ఒకే ఎన్నికల పేరుతో మోడీ ప్రభుత్వం చేస్తున్న జమిలీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలన్నారు. మోడీ దేశంలో మతోన్మాదాన్ని పెంపొందిస్తున్నాడని, కార్పొరేట్ సంస్థలకు పేదల సంపదను కట్టబెడుతున్నాడని అన్నారు. ఆదాని ,అంబానీ లాంటి కొంతమంది వ్యక్తుల చేతుల్లోనే సంపద మొత్తం వెళ్తుందని అన్నారు.అనంతరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యాకలాపాల నిర్మాణ నివేదికను మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రవేశ పెట్టారు.అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి,కోట గోపి,సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ యాదగిరి, మండల నాయకులు బొజ్జ శ్రీను, చూడి మధుసూదన్ రెడ్డి గాజుల జానయ్య,కందాల కృష్ణారెడ్డి కూసు సైదులు, అల్లిపురం సంజీవరెడ్డి,గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, తొట్ల లింగయ్య, బత్తుల తిరుమలేష్, పంతం వెంకన్న,కూసు బాలకృష్ణ, బాణాల శివారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

24-10-2024 గురువారం

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌజ్

*నల్గొండ జిల్లా బ్యూరో*





పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగాంగ జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్. ఈ నెల అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా నేడు జిల్లా యస్.పి ఆదేశాల మేరకు అమర వీరుల త్యాగాలను, స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ సిబ్బంది నిర్వహించే విధులు,విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు,బాంబ్ డిటెక్టర్ పరికరాలు, పోలీస్ డాగ్స్ వాటి పనీతీరును, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, మిషన్ పరివర్తన్‌లో భాగంగా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల సేవించడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు భవిష్యత్తులో జరిగే పరిణామాల పై,అలాగే డయల్ 100ల ఉపయోగం సిసీటీవీల ప్రాముఖ్యత పైన పోలీస్ కళా జాత బృందం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డియస్పి రమేష్,ఎ.ఆర్ డి.యస్.పి శ్రీనివాస్, ఆర్.ఐలు, సంతోష్, శ్రీను, ఆర్.యస్.ఐలు కళ్యాణ్ రాజ్, రాజీవ్, సాయిరాం, నాగరాజు, శ్రావణి, మమత, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తూకంలో తేడాలుంటే కేసు నమోదు చేస్తాం

## లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ

*నల్గొండ జిల్లా బ్యూరో*



నల్గొండ అసిస్టెంట్ కంట్రోలర్ కె.సిద్దార్థకుమార్ ఆదేశాల మేరకు పత్తి రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్గొండ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి.రామకృష్ణ ఆధ్వర్యంలో నాంపల్లి, చండూరు మునుగోడు ప్రాంతాల్లో ప్రైవేట్ పత్తి కొనుగోలు దారులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఒకచోట వెరిఫికేషన్ చేయని కాంటబాట్లను వాడడంతో ఆ వ్యాపారస్తునీ పై కేసు నమోదు చేశారు. మరో మిగతా ముగ్గురు వ్యాపారస్తులు వెరిఫికేషన్ సర్టిఫికెట్ కలిగియుం డని కారణాన వారి మీద కూడా కేసు నమోదు చేశారు. ధృవీకరించని బరువులు తూకం వేసే యంత్రాన్ని ఉపయోగించినందుకు,ధృవీకరణ ధృవీకరణ పత్రాన్ని కలిగి ఉండనందుకు నాలుగు కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ సందర్భంగా రైతులు తమ వద్ద ఉన్న పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి కొనుగోలు కేంద్రాలలో అమ్మినట్లయితే కనీస మద్దతు ధరకు వారు ప్రత్తిని అమ్ముకునే అవకాశం ఉంది అంతే కాకుండా పత్తిని అమ్మేటప్పుడు వ్యాపారస్తులు సరియైన వేయింగ్ మిషన్లను వాడుతున్నారా లేదా అనే విషయాన్ని వాటిపై ప్రామాణిక బాట్లను పెట్టి పరిశీలించి అమ్ముకోవాల్సిందిగా సూచించారు. వ్యాపారస్తులు తూకంలో ఎటువంటి తేడాలు చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన జరిమానాలు విధించబడతాయని పేర్కొన్నారు.

# స్వామివారి సేవలో నిర్మలా జగ్గారెడ్డి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : బుధవారం నిర్మలా జగ్గారెడ్డి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్‌పర్సన్ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో దర్శన ఏర్పాట్లు గావించి, అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఈవో భాస్కర రావు స్వామి వారి ప్రసాదం అందజేశారు.

# దివ్యాంగులకు వాహనాల పంపిణీ

## ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ్యంలో బుధవారం నిర్వహించిన దివ్యాంగులకు వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ 39 మంది దివ్యాంగులకు వాహనాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అందులో వాహనములు రాని దివ్యాంగులు దరఖాస్తు చేసుకునేటందుకు అవకాశం ఉంటుందని తెలిపినారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధాంతరంగా నిలిచిపోయిన నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను పున ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమములో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, ఎంపీడీవో శేషు కుమార్, సిడిపిఓ, సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# భువనగిరి ఫోర్ట్ రోప్ వే పనులను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే



భువనగిరి మేజర్‌న్యూస్ః బుదవారం భువనగిరి ఫోర్ట్ రోప్ వే పనులను సంబందిత అధికారులతో కలసి స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా మాటలాడుతు రోప్ వే పాయింట్ పనులను పరిశీలించి పనుల జాప్యం జరగకుండ త్వరిత గతిన ప్రారంబించాలని ఆదేశించారు. రోప్ వే పైర్తి అయితే అబివృద్ధి జరిగి టూరిజం స్పాట్‌గా భువనగిరి కోట మారుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే,జనరల్ మేనేజర్ టూరిజం స్టేట్ ఉపేందర్ రెడ్డి,మున్సిపాల్ కమీషనర్ రామంజుల్ రెడ్డి,భువనగిరి ఎంఆర్‌వో శ్రీ కాంత్ రెడ్డి,మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,అధికారులు,నాయకులు భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్,అవేస్ చీస్తీ,చిక్కుల వెంకటేష్,చిన్నా తదితరులు పాల్గోన్నారు.

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

### - ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 'ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ' పెత్తనం...?

### కథనం పై స్పందించిన చండూరు ఆర్డీఓ డీ.సుబ్రమణ్యం

### - మండల రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో ఐకెపి కొనుగోలు కేంద్రం పరిశీలన

### - సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల పరిశీలన



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపెల్లి గ్రామం, చుట్టూ పక్కల గ్రామాల రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి సీజన్ కు కొంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తారు. ఈ ఖరీఫ్ సీజన్ కు కూడా అలాగే జిల్లా వ్యవసాయ అధికారుల నుండి ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుటకు ఐకెపి సిబ్బంది అన్ని అనుమతులు పొందినారు. అందుకు సంబంధించి ప్యాడి క్లీనర్, వేయింగ్ మిషన్, మ్యాచర్ మిషన్, టార్పలిన్‌లను చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నుంచి సమకూర్చుకున్నారు. దీనికి భిన్నంగా మంగళవారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రదేశంలోనే గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ సిబ్బంది ప్రారంభించడం చర్చనీయాంశమైంది. దీనిపై మంగళవారం సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. సూర్య కథనంపై వెంటనే స్పందించిన చండూరు ఆర్డీవో డి.సుబ్రహ్మణ్యం మండల రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులతో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వారికి వచ్చిన అనుమతులను గురుంచి ఐకెపి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఐకెపి సిబ్బంది చండూరు మార్కెట్ కమిటీ నుంచి కార్యదర్శి నుంచి వచ్చిన మెటీరియల్, మంజూరు పత్రాలను చూపించారు. కొనుగోలు కేంద్రాలలో రాజకీయ జోక్యం తగదని ఈ సందర్భంగా తెలిపినట్లు సమాచారం. అనంతరం మండల కేంద్రంలోని కార్తికేయ కాటన్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం.నరేందర్,వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, ఆర్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.